నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
శుక్రవారం 9 మే 2025




# ఎల్‌జీ శ్రీసిటీ యూనిట్‌కు నారా లోకేష్ భూమి పూజ

**ఏపీని ఎలక్ట్రానిక్స్ పవర్ హౌస్‌గా మార్చేందుకు ప్రజా ప్రభుత్వం బాటలు**

**మేడ్ ఇన్ ఆంధ్ర నుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు జైత్రయాత్ర కొనసాగుతుంది**

**స్థానిక ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం చూపనున్న ఎల్‌జీ యూనిట్**

**ప్రజాప్రభుత్వం ఏర్పడ్డాక తొలి ఎఫ్‌డీఐ శ్రీసిటీ ఎల్‌జీ యూనిట్**

**స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా ఏపీ**

**ఎల్‌జీ శ్రీసిటీ యూనిట్‌కు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భూమి పూజ**

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో సృష్టించబడే ప్రతి ఉద్యోగం, ఆవిష్కరణ ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను ఎలక్ట్రానిక్ పవర్ హౌస్‌గా మార్చేందుకు బాటలు వేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. గురువారం అంతర్జాతీయస్థాయి గృహోపకరణాల తయారీ సంస్థ ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీ యూనిట్‌కు లోకేష్ భూమిపూజ చేశారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ మేం ఈరోజు ఎల్‌జి యూనిట్‌కు మాత్రమే కాదు – ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నాం. ఈ కార్యక్రమం ఒక నిర్మాణ ప్రాజెక్టు ప్రారంభం కంటే పెద్దది. ఇది మన రాష్ట్రంతో పాటు భారత దేశ పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక పురోగతిలో ఒక మైలు రాయి. ఆవిష్కరణ పెట్టుబడిని కలిసే చోట, భవిష్యత్తు రూపు దిద్దుకుంటుంది. 5,000కోట్లకుపైగా పెట్టుబడితో ఎలక్ట్రానిక్స్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ స్థాయి తయారీ యూనిట్‌ను తీసుకురావడమేగాక ఎపిని పెట్టుబడుల గమ్య స్థానంగా ప్రపంచ విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తోంది. మేడ్ ఇన్ ఆంధ్ర నుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు మా జైత్రయాత్ర కొనసాగుతుంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ప్రధాన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఒకటిగా ఎల్‌జి శ్రీసిటీ యూనిట్ ఆవిష్కృతమైంది. పారిశ్రామిక రంగంలో వేగం, బలమైన మౌలిక సదుపాయాలు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుపై చంద్రబాబునాయుడు నిబద్ధతకు ఇది అద్దం పడుతోంది. మేము సులభతరమైన వ్యాపారానికి హామీ ఇవ్వడమేగాక స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తున్నాం. శ్రీసిటీలో ఎలక్ట్రానిక్స్ అత్యాధునిక తయారీ కర్మాగారానికి శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా మీ ముందుకు రావడం గొప్ప

మిగతా 8లో





## చిరుజల్లుల మధ్య వైభవంగా ముగిసిన
# పద్మావతి పరిణయోత్సవాలు

**భక్తులను విశేషంగా ఆకట్టుకున్న భక్తి వాద్య సంగీతం**

**తిరుమల, మేజర్‌న్యూస్:** పద్మావతి శ్రీనివాసుల పరిణయ మహోత్సవాలు గురువారం సాయంత్రం తిరుమలలో ఘనంగా ముగిసాయి. సాయంత్రం శ్రీవారి ఆలయం నుండి స్వామివారు గరుడవాహనంపై, దేవేరులు వేర్వేరు పల్లకీలపై ఊరేగింపుగా బయల్దేరి నారాయణగిరి ఉద్యానవనంలోని పద్మావతీ పరిణయోత్సవ మండపానికి వేంచేశారు. ముందు రెండురోజుల

మిగతా 2లో

## మండే ఎండ...
### ఉపాధి హామీ కూలీలు అవస్థలు
# ఉపాధికేది అండ

**కూలీలకు అందని పరికరాలు**
**మండుటెండలో మాడాల్సిందేనా?**



**కుప్పం, మేజర్‌న్యూస్:** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో కుప్పం పరిధిలో మండుతున్నా ఎండలు ఉపాధి హామీ కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పనిచేసేచోట సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు మాత్రం ఉదయాన్నే వెళ్లి ఉష్ణోగ్రతలు పెరిగేలోపు పనులు ముగించుకొని రావాలని చెబుతున్నారు. అలాగైతే రోజుకూలి గిట్టుబాటు కాదని కూలీలు పేర్కొంటున్నారు. ఎండలకు గడ్డపారలు, సామగ్రి వేడెక్కి చేతులు బొబ్బలు వస్తున్నాయంటున్నారు. మార్చి నుంచి జూన్ రెండో వారం వరకు ఎండలు తీవ్రంగా ఉంటాయి. ఈ సమయంలో కూలీలకు ఎండల నుంచి ఉపశమనం పొందడానికి తగిన వసతులు కల్పించాలి. వడదెబ్బ తగలకుండా గుడారాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ఎవరిది..? అనేది ప్రశ్నగా మారింది. అధికారులు కుప్పం పట్టణ పరిధిలో ఎక్కడా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఉపాధి హామీ కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో తీవ్ర ఎండల కారణంగా కూలీలు వడదెబ్బతో అస్వస్థతకు గురయ్యే ప్రమాదం ఉందని ప్రముఖులు విమర్శిస్తున్నారు. అందని పరికరాలు ఉపాధి హామీ పథకం పనులు చేసే కూలీలకు ప్రభుత్వమే పరికరాలు అందించేది. గడ్డపారలు, పారలు, ఇనుప తట్టలు, జంగిల్ కటింగ్ కోసం గొడ్డళ్లు, కొడవళ్లు ఇచ్చేవారు. క్రమక్రమంగా అధి కారులు పరికరాలను ఇవ్వడం కూడా మానేశారనే ఆరోపణలతో పాటు ప్రభుత్వం నుంచే రావడం లేదని కూలీలు

మిగతా 2లో

# కార్యకర్తల సంక్షేమానికే మొదటి ప్రాధాన్యత

**సత్యవేడుకు ఇద్దరు పరిశీలకులను ఇచ్చాం**

**కార్యకర్తలకు అండగా నిలుస్తాం**

**త్వరలో పరిశీలకులచే గ్రామ కమిటీలు, మండల కమిటీలు ఏర్పాటు**


**నేతలు, కార్యకర్తలతో మంత్రి లోకేష్ కీలక భేటి**



4 లో

# బండ వేషంలో గంగమ్మను దర్శించుకున్న భక్తులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరలో భాగంగా గురువారం బండ వేషం వేసి భక్తులు అమ్మవారి అనుగ్రహం పొందారు భక్తులు శరీరమంతా రక్తం చిందినట్లు కుంకుమ రాసుకొని కాటుక బొట్లు, తెల్లటి పూలుచుట్టుకొని చిన్నా, పెద్ద, ముసలీ ముతక అందరూ వేషాలు ధరించి బొరుగుల హారాలు చుట్టుకొని కర్రలు చేతబట్టి లయబద్ధంగా డప్పులు కొడ్తూ పాటలు పాడుతూ వేషదారులు ప్రజలందరినీ ఆకర్షిస్తారు.



**అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే**

ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గురువారం ఉదయం

మిగతా 8లో

## డేవిడ్ వార్నర్ నటించిన రాబిన్‌హుడ్ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ సరికొత్త ధారావాహిక ఘరానా మొగుడు ప్రారంభం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తెలుగు ప్రేక్షకులకు ఇరవై నాలుగు గంటలు నాన్‌స్టాప్ వినోదం అందించే జీ తెలుగు ఈ వారం మరిన్ని ప్రత్యేక కార్యక్రమాలతో అలరించేందుకు సిద్ధమైంది. థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకున్న సూపర్ హిట్ సినిమా 'రాబిన్హుడ్' ను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందిస్తోంది. చిన్న పిల్లల్లోని నటనా ప్రతిభను వెలికి తీస్తూ అశేష ప్రేక్షకాదరణతో కొనసాగుతున్న డ్రామా జూనియర్స్ 8 ఈ వారం మాతృదినోత్సవం ప్రత్యేక ఎపిసోడ్తో అలరించేందుకు సిద్ధమైంది. ప్రారంభం నుంచీ జీతెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న జీ తెలుగు సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్ ఈవారం ఫినాలేకి చేరుకుంది. అంతేకాదు కుటుంబ కథతో పవన్ సాయి, అక్షిత, భావన ప్రధానపాత్రల్లో తెరకెక్కుతున్న సరికొత్త సీరియల్ ఘరానా మొగుడు ప్రారంభంకానుంది. యాక్షన్ ఎంటర్టైనర్ రాబిన్హుడ్ ఈ శనివారం సాయంత్రం 6 గంటలకు, డ్రామా జూనియర్స్ 8 మాతృదినోత్సవ ప్రత్యేక ఎపిసోడ్ రాత్రి 9 గంటలకు, సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్ గ్రాండ్ ఫినాలే ఆదివారం రాత్రి 9గంటలకు, సరికొత్త ధారావాహిక ఘరానా మొగుడు మే 12న ప్రారంభం.







సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటలకు, మీ జీ తెలుగులో. వారం వారం వినోద భరితమైన స్కిట్స్తో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న డ్రామా జూనియర్స్ 8 ఈ వారం మరో ప్రత్యేక ఎపిసోడ్తో వచ్చేస్తుంది. మాతృదినోత్సవం సందర్భంగా అనిల్ రావిపూడి తల్లి ఈ షోలో పాల్గొననున్నారు. మరి మీరూఈ ఎపిసోడ్ని మిస్ కాకుండా చూడండి. ఇక, ప్రతి శనివారం ఆటపాటలతో ప్రేక్షకులకు వినోదం పంచుతున్న జీతెలుగు సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్ గ్రాండ్ ఫినాలేకు చేరకుంది. ఇక ఈఎపిసోడ్లో రోజా, మంచు లక్ష్మి పాల్గొని మరింత వినోదం పంచారు.ప్రతిభావంతులైననటీనటులు, ఆకట్టుకునే కథతో ఘరానా మొగుడు సీరియల్ జీ తెలుగువీక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. పవన్ సాయి, అక్షిత ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, భావన, తేజల్, శరత్ చంద్ర, సుచిత్ర కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

## మండే ఎండ.. ఉపాధికేదీ అండ

(మొదటిపేజీ తరువాయి)

చెబుతున్నారు. దీంతో కూలీలే పరికరాలు సొంతంగా కొనుగోలు చేసుకోవాల్సి వస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో వేసవి భత్యం ప్రస్తావన లేకపోవడంతో ఈ ఏడాది నుంచి కూలీలు వేసవి భత్యానికి కూడా నోచుకోకుండా పోయారు. తాగునీటి సదుపాయం కల్పించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

**మండు టెండలో మాడాల్సిందేనా?...** వేసవి ఎండలు మండుతున్నాయి. ఉపాధి హామీ కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పనిచేసేచోట సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు మాత్రం ఉదయాన్నే వెళ్లి ఉష్ణోగ్రతలు పెరిగేలోపు పనులు ముగించుకొని రావాలని చెబుతున్నారు. అధికారులు స్పందించి వేసవి ఎండలను దృష్టిలో పెట్టుకొని పనిచేసే చోట నీడ, త్రాగు నీరు ఇతర సదుపాయాలు కల్పించాలని ఉపాధి హామీ కూలీలు కోరుతున్నారు. ఎండలు మండుతున్నా.. ఉపాధి కూలీలకు అండ దొరకడం లేదు. ఎన్నడూ లేని విధంగా రోజువారి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతున్నా పని ప్రదేశాల్లో కనీస వసతులు కనిపించడం లేదు. మండే ఎండలో గంటల తరబడి పనులు చేస్తున్నా చుక్కనీరు అందించే నాథుడు లేక ఉపాధి కూలీల గొంతు తడారుతోంది. ఇళ్లలో నుంచి తెచ్చుకుంటున్న బాటిల్ నీరు ఎండకు ఏమూలాలకు చాలడం లేదు. వేసవిలో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచనలిస్తున్నారే తప్ప వసతులు కల్పించడం లేదు. అసలు, ఏప్రిల్, మే నెలల్లో అందించే వేసవి అలవెన్సు ఊసెత్తడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అందులో భాగంగా నియోజకవర్గానికో ఎంఎస్ఎంఈ (మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రిన్యూర్) పార్కును ఏర్పాటు చేయడం జరుగుతుందని పలమనేరు శాసన సభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు పట్టణ సమీపంలోని నాగ మంగళం వద్ద రూ.15.27కోట్లతో ఏపీఐఐసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న లిఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌లి ఎంఎస్ఎంఈ పార్క్‌కు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ పరిశ్రమలు పెట్టుబడులు వస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని భావించి ప్రతి ఇంట్లో పారిశ్రామిక తయారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీలను ఇచ్చి పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నదన్నారు. రాష్ట్రంలోనే పలమనేరు ప్రాంతం పరిశ్రమల స్థాపనకు అన్ని మంచి అనుకూలమైన ప్రాంతమని పేర్కొన్నారు. మూడు రాష్ట్రాల కూడలిలో ఉన్న ఈ ప్రాంతానికి అన్ని విధాల రోడ్డు సౌకర్యంతో పాటు పోర్టు సౌకర్యము, ఎయిర్పోర్ట్ కనెక్టివిటీ ఉన్నందున పరిశ్రమల స్థాపనకు చాలా అనుకూలమని వివరించారు. భవిష్యత్తులో పలమనేరు ప్రాంతం మంచి ఇండస్ట్రియల్ క్యారీడారుగా కాబోతుందని కాబట్టి ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్థానికులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సూచించారు. ముఖ్యంగా పెద్ద నగరాలైన చెన్నై,బెంగళూరులలోని పారిశ్రామికవేత్తలు రూరల్ ప్రాంతాలలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూస్తున్నారని అలాంటి వారికి ఈ ప్రాంతం భవిష్యత్తులో చాలా అనుకూలంగా మారనుందన్నారు. ఈ మధ్యనే తిరువూరుకు చెందిన ప్రముఖ టెక్స్టైల్ కంపెనీ ఈ ప్రాంతంలో తమ పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడాన్ని ఆయన గుర్తు చేశారు. కుప్పం, బైరెడ్డిపల్లి,వీ.కోట ప్రాంతాలు హార్టికల్చర్ పంటలకు అనుకూలం కావడం చేత ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. కాబట్టి ప్రభుత్వం సరళతరంగా ప్రోత్సాహాలనందిస్తూ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఇంటికో పారిశ్రామికవేత్తలుగా ఈ ప్రాంత వాసులు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో పలమనేరు ఆర్డీవో భవాని, తహసీల్దార్ ఇన్బనాథన్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సుబ్బారావు, డిఐసి జనరల్ మేనేజర్ సూరి బాబు, డిప్యూటీ జోనల్ మేనేజర్ భార్గవి,అసిస్టెంట్ మేనేజర్ ఇస్మాయిల్, ప్రాజెక్టు ఇంజినీర్ ప్రవీణ్, లైజనింగ్ ఆఫీసర్ లోకేష్, ఐపీవో రామాంజుల, పలమనేరు కో-ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వి బాలాజీ, తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు కిషోర్‌గౌడ, సోమశేఖర్ గౌడ్, రంగనాథ్, నాగరాజు రెడ్డి, ఆర్.బి.సి కుట్టి లతో పాటు నాయకులు గిరి, ప్రతాప్ రెడ్డి, పలమనేరు ఆటోనగర్ అండ్ ఎంఎస్ఎంఈ యూనియన్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, జగదీష్, ఖాజా, భాస్కర్ యాదవ్, బిఆర్సి కుమార్, గిరి, నాగరాజ్, లోకేష్, దైవప్రసాద్, మురళి, నదీమ్, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




## చిరుజల్లుల మధ్య వైభవంగా ముగిసిన పద్మావతి పరిణయోత్సవాలు

(మొదటిపేజీ తరువాయి)

మాదిరే ఎదుర్కోలు, పూల చెండ్లాట, నూతన వస్త్ర సమర్పణ తదితర కల్యాణ వేడుకలు ఘనంగా ముగిసిన తరువాత కొలువు జరిగింది. వెంటనే ఋగ్వేదం, యజుర్వేదం, సామ వేదం, అధర్వణవేదాలను పారాయణం చేశారు. కళాకారులు మంగళకరంగా సంగీత, మేళ, తాళ వాయిద్యాలను ప్రదర్శించారు. తర్వాత అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు లోకనాథరెడ్డి, లావణ్య బృందం పసిడి అక్షింతలవి, చూడరమ్మ సతులాల, తెలిసిన వారికి దేవుడితడే, తదితర అన్నమాచార్య సంకీర్తనలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. అనంతరం స్వామి దేవేరులతో కలిసి ఊరేగుతూ ఆలయ ప్రవేశం చేశారు. దీంతో మూడురోజుల పద్మావతీ పరిణయోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యకమంలో టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు దంపతులు, ఈవో జెశ్యామల రావు దంపతులు, శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.











## సిందూర్ విజయవంతంపై బీజేపీ నాయకులు హర్షం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గురువారం బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు నరసింహులు ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్ మాట్లాడుతూ పహేల్గామ్‌లో ఉగ్రవాదుల దాష్టికాన్ని చూసి బాధ పడిన ఎందరో భారతీయుల మనస్సు ఇంకా కుదుట పడలేదన్నారు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి దేశం మొత్తం అండగా ఉందన్నారు ఉగ్రవాదులను పూర్తిగా అణచివేయాలన్నారు భారత మాతకి జై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కృపాకర్ పాల్గొన్నారు.



## డీపీటీఓను సన్మానించిన ఈయూ నేతలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన వెంకటరావును ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జిఆర్ చంద్ర ఆధ్వర్యంలో ఈయు నేతలు కలసి అభినందనలు తెలిపారు. డీపీటీఓ కార్యాలయంలో వెంకటరావును శాలువతో ఘనంగా సత్కరించారు. సత్కరించిన వారిలో ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా వి.మస్తాన్, జిల్లా చీఫ్ వైస్ ప్రెసిడెంట్ బి.సుబ్రహ్మణ్యం, అలిపిరి డిపో అధ్యక్షులు ఏవీఎస్ మణ్యం, అలిపిరి కోశాధికారి కే చిట్టిబాబు ఉన్నారు.



## పిడుగుపాటుకు వివాహిత మృతి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పిడుగుపాటుకు వివాహిత మృతి చెందిన ఘటన పెద్దపంజాణి మండలంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు పెద్దపంజాణి మండలం,ముత్తుకూరు గ్రామపంచాయతీ నెర్లిపల్లి గ్రామ నివాసి నాగభూషణం భార్య అర్చన గురువారం గ్రామ సమీపంలోని తమ పొలంలో ఉండగా పిడుగు పడడంతో మరణించింది. కాగా మృతురాలకు 5వ తరగతి చదివే కుమారుడు ఉన్నాడని తెలిసింది.



## అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ నాగేశ్వరావు కథనం మేరకు చౌడేపల్లి మండలం ఏ కొత్తకోట పంచాయతీ అగ్రహారంకు చెందిన లోకేష్ 26 అప్పులు చేసి మనోవేదనతో క్షణికావేశంలో గ్రామానికి సమీపంలోని తన టమోటా తోట వద్ద గల చింత చెట్టుకు ఉరేసుకుని మరణించాడని గుర్తించిన స్థానికులు పోలీసుల కు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్నిపోస్టుమార్టం నిమిత్తం పుంగనూరు ప్రభుత్వఆసుపత్రికి తరలించామని ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.



## ఇంటర్ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన



పిఎస్ఎన్ శ్రీవివేకానంద జూనియర్‌కళాశాల విద్యార్థులను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అభినందించారు. గురువారం సాయంత్రం ఎమ్మెల్యే నివాసంలో ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన ముగ్గురు విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలో రోడ్డు ప్రమాదానికి ఒకరు మృతి చెందారు. గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే ఒకరు మృతి చెందారు . కుటుంబీకుల వివరాలు మేరకు వాకాడు మండలం కల్లూరు కొత్తపాలెం గ్రామానికి చెందిన బట్ట రమణయ్య అనే వ్యక్తి గురువారం రోడ్డు మీద నడుచుకుంటూ వెళుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతి చెందిన బట్ట రమణయ్యకు భార్య, కుమారుడు ఉన్నారు, ఆ కుటుంబం కన్నీరు మున్నీరయింది. వాకాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఇంటికో పారిశ్రామిక వేత్తను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### ప్రాథమిక టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానికంగా మనకున్న అవకాశాలను అందిపుచ్చుకుని మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలని పలమనేరు శాసన సభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. మహిళా సాధికారత లో ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రాథమిక టైలరింగ్ శిక్షణను పట్టణంలోని ఐకెపి కార్యాలయంలో ఆయన గురువారం ప్రారంభించారు. పథకం యొక్క ఉద్దేశాన్ని డిఆర్డిఏ పి.డి శ్రీదేవి మహిళలకు వివరించారు. అనంతరం జరిగిన సమావేశంలో మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమం మహిళలకు ఎంతో ఉపయోగకరమైందన్నారు. ప్రాథమిక టైలరింగ్ శిక్షణ ద్వారా మహిళలకు కుట్టు, డిజైన్ నైపుణ్యాల అందించడంతో వారికి ఆర్థిక, మహిళా సాధికారత కల్పించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ ద్వారా ఆర్థిక స్వావలంబనతో పాటు తక్కువ పెట్టుబడితో జీవనోపాధి అవకాశాలు, గ్రామీణ, పట్టణ పేద మహిళలకు ఆదాయ మార్గంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఇంటికో మహిళా పారిశ్రామికవేత్తను తయారు చేయడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో టెక్స్ టైల్ పరిశ్రమల ఏర్పాటుకు పెద్ద కంపెనీలు ముందుకు వస్తున్నాయని దీంతో వేలాదిమందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. కాబట్టి ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణ రెడ్డి, ఎంపీడీఓ ఖాదర్ భాషా, బాలాజీ కోపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వీ బాలాజీ, నాయకులు నాగరాజు రెడ్డి, అర్బీసి కుట్టి, గిరిబాబు, ఖాజా, నాగరాజు, మదన్, కిరణ్, బిఆర్‌సి కుమార్, లోకేష్, భాస్కర్ యాదవ్, జగదీష్ నాయుడు, శ్రీధర్, మురళి, నదీమ్, దైవప్రసాద్, సెల్వరాజ్, వెంకటరత్నం, పెద్దబ్బ పాల్గొన్నారు.






## గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు పట్టణంలో తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా గురువారం పలమనేరు పట్టణంలో మేదర సంఘం ఆధ్వర్యంలో వేణుగోపాల స్వామి ఆలయంలో పూజలు జరిపించి అనంతరం మహిళలు పసుపు నీళ్లు బిందెలతో భారీ సంఖ్యలో వేణుగోపాల స్వామి గుడి నుండి మేళతాళాలతో ఊరేగింపుగా మారెమ్మ గుడి దగ్గరకు వెళ్లి అమ్మవారికి పూజలు నిర్వహించారు. అక్కడనుండి తిరుపతి గంగమ్మ దేవస్థానం దగ్గరకు వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించినారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునస్వామి, చంద్రప్ప, శ్రీనివాసులు, రామచంద్ర, వెంకటరమణ, శ్రీకాంత్, మల్లేష్, గౌరీశంకర్, శంకర, శివ, సోము, నారాయణ, పోలేపల్లి సుబ్రహ్మణ్యం, మహిళలు పార్వతమ్మ, మీనా, జయలక్ష్మమ్మ, మంజులమ్మ, గాయత్రి, విజయ, మేదర సంఘ సభ్యులు అందరు కలసి పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మైనార్టీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు చేసుకోండి

**వాకాడు, మేజర్‌న్యూస్:** మైనార్టీ కార్పొరేషన్ ద్వారా మైనార్టీలు, ముస్లిమ్స్, క్రిస్టియన్స్, బౌద్దిస్ట్, జైనులు ఇతర మైనార్టీ వర్గాలు సబ్సిడీ రుణాలకు ఈనెల 25వ తేదీ లోపల దరఖాస్తులు చేసుకోవాలని వాకాడు ఎంపీడీఓ సి.శ్రీనివాసులు తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలోని ఆయన స్థానిక విలేకరులకు ప్రకటన ద్వారా తెలియజేస్తూ మండలంలోని ఆయా పంచాయతీ సచివాలయం ద్వారా, లేదా ఆన్లైన్ ద్వారా ఈనెల 25వ తేదీ లోపల మైనార్టీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ముస్లిమ్స్‌కు యూనిట్‌కు ఒక లక్ష నుండి రూ. 8 లక్షలు వరకు, మిగతా మైనార్టీ వర్గాలకు రూ. 5 లక్షల వరకు మంజూరు చేస్తారని, 50% సబ్సిడీ ఉంటుందన్నారు. మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.



# ఎక్సైజ్ అధికారుల మెరుపు దాడులు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గం కుప్పం, రామకుప్పం మండలాల పరిధిలో ఎక్సైజ్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా కుప్పం మండలంలో మల్లానూరు, అడవిబూదుగూరు, కొట్టాలూరు, మొట్లచేను, వాలూరు, గుండ్లమడుగు, బ్రహ్మదేవరచేన్లు, రామకుప్పం మండలం పిఎంకె తాండా గ్రామాలలో జరిగిన దాడులలో గణేష్ పురం క్రాస్ వద్ద కృష్ణాపురం గ్రామానికి చెందిన మురుగన్ 20 కర్ణాటక మద్యం ప్యాకెట్లు కలిగి ఉన్నట్టు వారు గుర్తించామన్నారు. అతడిని అదుపులోనికి తీసుకుని, అతని వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన కర్ణాటక మధ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఎక్సైజ్ సీఐ నాగరాజ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాటు సారా నిర్మూలనకు నవోదము 2.0 పథకాన్ని అమలు చేస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చిత్తూరు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారి ఆదేశాలను అనుసరించి, పలమనేరుకు చెందిన బిఎంపిపి సీఐ, అటవీ శాఖ అధికారులతో కలిసి కుప్పం నియోజక వర్గ పరిధిలో దాడులు నిర్వ హించినట్లు తెలిపారు. కుప్పం ఎక్సైజ్ పరిధిలో నాటు సారా తయారీ, అమ్మకం, కర్ణాటక, ఆంధ్ర మద్యాన్ని కలిగి ఉండడం వంటివి చట్ట వ్యతిరేకమని, అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# కార్యకర్తల సంక్షేమానికే మొదటి ప్రాధాన్యత

**- సత్యవేడు కు ఇద్దరు పరిశీలకులును ఇచ్చాం**
**- కార్యకర్తలకు అండగా నిలుస్తాం**
**- త్వరలో పరిశీలకులచే గ్రామ కమిటీలు, మండల కమిటీలు ఏర్పాటు**
**- నేతలు, కార్యకర్తల తో మంత్రి లోకేష్ కీలక భేటి**

**సత్యవేడు మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గ కేంద్రంలో బుధవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ మంత్రి నారా లోకేష్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలను 'సమన్వయ సమావేశం' ఏర్పాటు చేయడం ద్వారా నేరుగా కలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారం అధికారంలోకి రాకముందు పార్టీ విజయం కోసం కృషి చేసిన కార్యకర్తలకు ప్రశంసా పత్రాలను అందజేసిన మంత్రి లోకేష్, నాయకులు, కార్యకర్తలతో కీలక భేటి నిర్వహించారు. పార్టీకి వెన్నుముఖ లాగా ఉంటూ, పార్టీ జెండాను భుజాన మోస్తున్న కార్యకర్తల సంక్షేమానికే మొదటి ప్రాధాన్యత ఇస్తామని ఆయన తెలిపారు. పలు వినతి పత్రాలతో ఆయన ముందుకు వచ్చిన కార్యకర్తలను ఉద్దేశించి నారా లోకేష్ మాట్లాడుతూ సత్యవేడు కు ఇద్ధరు పరిశీలకులను ఇచ్చాం. నియోజక వర్గ పరిశీలకులుగా, చంద్రశేఖర్ నాయుడు, కోఆర్డినేటర్ గా శ్రీపతి బాబు ఎల్లవేళల కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు, పార్టీ కార్యక్రమాల్లో ముఖ్య పాత్ర పోషిస్తారు, కార్యకర్తలు మొదటగా తమ సమస్యలను వారికి తెలియజేయాలని, వారు సరైన విధంగా స్పందించకపోతే పార్టీ అధ్యక్ష్యుడు పల్లా శ్రీనివాస్ కు తెలపండి, అయినా న్యాయం జరగలేదంటే నేరుగా తన వద్ధకు రండి అంటూ కార్యకర్తలకు మంత్రి లోకేష్ సూచించారు. కార్యకర్తలు వీరిలో ఎవరి వద్ధకు వచ్చి తమ వినతులు తెలిపినా నేరుగా తాను పరిశీలించడం జరుగుతుందని అన్నారు. త్వరలోనే సత్యవేడు నియోజకవర్గానికి సంబంధించి గ్రామ కమిటీలు, మండల కమిటీలను ప్రణాళికా బద్ధంగా పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు, కో ఆర్టి నేటర్ శ్రీపతి బాబు నేతృత్వంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నాయకులు, కార్యకర్తలు అందరూ ఐక్యమత్యంగా పార్టీని ముందుకు తీసుకెళ్ళాలని లోకేష్ పిలుపునిచ్చారు.




# ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయండి

**- జిల్లా వ్యాప్తంగా పరీక్షలకు హాజరుకానున్న 15,377 మంది విద్యార్థులు**
**- జిల్లా రెవెన్యూ అధికారి మోహన్ కుమార్**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మే 12 నుండి మే 20 వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందని, సంబంధిత అధికారులు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా సచివాలయంలో ని డి ఆర్ ఓ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల పై ఇంటర్మీడియట్ విద్య, రెవిన్యూ, పోలీస్, ఇతర సంబంధిత శాఖల అధికారులతో డి ఆర్ ఓ సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ జిల్లాలో మే 12 నుండి జరగనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను డిఈఓ, రెవిన్యూ, పోలీస్, ఏపిఎస్ ఆర్‌టిసి, వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్, పోస్టల్ శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో పరీక్షలు నిర్వహించిన 35 పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పరీక్షా సమయాలలో జిరాక్స్ సెంటర్ లను మూసివేయాలని, పోలీస్ వారి సమన్వయంతో ఇద్దరు డిప్యూటీ తహశీల్దార్‌లను ఫ్లైయింగ్ స్క్వాడ్ లుగా నియమించాలని ఆదేశించారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఉ.6 గం.ల నుండి రవాణా సౌకర్యం కల్పించాలని ఏ పి ఎస్ ఆర్ టి సి అధికారులను, అత్యవసర వైద్య సేవలకు నర్స్ లు, ఏ ఎన్ ఎం లను నియమించాలని వైద్య శాఖ అధికారులను, పరీక్షా సమయంలో విద్యు5హ్ అంతరాయం కలుగకుండా విద్యుత్ శాఖ చూసుకోవాలని, పరీక్షా పత్రాలను నిర్దేశిత పోస్ట్ ఆఫీస్ లకు చేర్చేలా పోస్టల్ అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మొదటి సంవత్సరం పరీక్షా సమయం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గం. వరకు రెండవ సంవత్సరం పరీక్షలు మ.2.30 నుండి సా.5.30 గం. వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. జనరల్ ఒకేషనల్ కు సంబంధించి ప్రాక్టీకల్ పరీక్షలు మే 28 నుండి జూన్ 1 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 35 పరీక్షా కేంద్రాలలో 170 కళాశాలకు సంబంధించి జనరల్ మొదటి సంవత్సరం విద్యార్థులు 10,236, రెండవ సంవత్సరం విద్యార్థులు 3,724, ఒకేషనల్ మొదటి సంవత్సరం విద్యార్థులు 810, రెండవ సంవత్సరం విద్యార్థులు 607 మొత్తం 15,377 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. ఈ సమావేశానికి ఆర్ ఐ ఓ శ్రీనివాసులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## శ్రీవారి భక్తులకు
# సంప్రదాయ వంటకాలు అందించాలి

**- టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి**

**తిరుమల మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు వివిధ రాష్ట్రాలకు చెందిన సాంప్రదాయ వంటకాలను అందించాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా హెూటళ్లలో పరిశు భ్రత, నిర్వహణ చక్కగా ఉండేలా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరి కోరారు. తిరుమలలోని ఆస్థానమండపంలో గురువారం హెూటళ్ల నిర్వాహకులు, స్థానికులతో అదనపు ఈవో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ, భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన ఆహార పదార్థాలను భక్తిశ్రద్ధలతో అందించాలన్నారు. తిరుమల యాత్ర భక్తులకు ఒక మధురానుభూతిని కల్పించాలన్నారు. హెూటల్ నిర్వాహకులు చేసే చిన్న చిన్న పొరపాట్ల వల్ల భక్తులు చాలా అసంతృప్తితో వెళు తున్నారని చెప్పారు. హెూటళ్ల యజమానులు చట్టబద్ధమైన నియమ నిబంధనలను పాటించాలని, ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రపరచుకోవాలన్నారు. టీటీడీ ఆరోగ్య విభాగం ప్రతిరోజు చేయవలసిన పనులతో కూడిన చెక్‌లిస్ట్ అందిస్తుందని, దానిని తప్పకుండా పాటించాలన్నారు. టిటిడిలోని అన్ని విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని చెప్పారు. తిరుమలలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంతో పాటు భక్తుల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలలో 33 అన్నప్రసాద కౌంటర్లలో టీటీడీ నాణ్యమైన భోజనం అందిస్తోందన్నారు. అదేవిధంగా భగవంతుని సన్నిధిలోని హెూటళ్ల యజమానులు కూడా మంచి తినుబండారాలు అందించాలన్నారు. భక్తుల ఆరోగ్యానికి హానికరమైన చైనీస్ వంటకాలను పూర్తిగా నిలిపివేయాలని సూచించారు. హెూటల్లో నిర్వాహకులు, పనిచేసే సిబ్బంది సాంప్రదాయ వస్త్రధారణ ధరించి భక్తులకు సేవలందించాలని, ముఖ్యంగా తెలుగు సాంప్రదాయం ఉట్టిపడాలన్నారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. హెూటల్లో వద్ద ట్రేడ్ లైసెన్స్, జిఎస్టి వంటి ధ్రువీకరణ పత్రాలను అధికారులకు కనిపించేలా డిస్ప్లే చేయాలన్నారు. భక్తులు డిజిటల్ పేమెంట్ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. హెూటల్ నిర్వహణ లైసెన్సును నిర్ణీత సమయంలో రెన్యువల్ చేసుకోవాలన్నారు. అన్ని దుకాణాలలో ధరల పట్టికను ప్రదర్శించాలని చెప్పారు. ఆహార పదార్థాలు తయారు చేసేటప్పుడు సిలిండర్ ఏర్పాటు చేసే విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సంబంధిత అధికారులు నడిగి తెలుసుకోవాలన్నారు. హెూటళ్ల లోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, హెూటల్లో యజమానులు సమిష్టిగా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. భక్తులకు సురక్షితమైన తాగునీరు అందించాలన్నారు నీరు, విద్యుత్తు వృధా కాకుండా వినియోగించుకోవాలని చెప్పారు. త్వరలో ఐదు నుండి 10 హెూటళ్లలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ విధి విధానాలు అమలు అయ్యేలా నిర్వాహకులు సహకరించాలన్నారు. ఇందుకు అవసరమైన సహాయ సహకారాలను టీటీడీ అధికారులు అందిస్తారని వివరించారు. అనంతరం హెూటళ్ల నిర్వాహకులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను అదనపు ఈవోకి వివరించారు. దీనిపై ఆయన అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో అన్న ప్రసాదం డిప్యూటీ ఈవో రాజేంద్ర కుమార్, ఆరోగ్య విభాగం డిప్యూటీ ఈ వో సోమన్నారాయణ, ఎస్టేట్ అధికారి వెంకటేశ్వర్లు, అన్నప్రసాదం ప్రత్యేక అధికారి శాస్త్రి, విజిఓలు సదాలక్ష్మి, సురేంద్ర ఇతర అధికారులు, హెూటళ్ల యజమానులు పాల్గొన్నారు.



# మంత్రి నారా లోకేష్‌కు ఎమ్మెల్యే, నాయకుల ఘన స్వాగతం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ మంత్రి నారా లోకేష్ తిరుపతి, సత్య వేడు, శ్రీ సిటీ పర్యటనకు విచ్చేశారు. మంత్రి లోకేష్ తిరుగు ప్రయాణంలో శ్రీకాళహస్తి ఊరుందూరు ఫ్లైఓవర్ వద్ద తెలుగుదేశం నాయకులు. కార్యకర్తలతో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణా రెడ్డి సతీ మణి బొజ్జల బృందమ్మ. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి. శ్రీకాళహస్తి పట్టణం. శ్రీకాళహస్తి రూరల్. ఏర్పేడు. రేణిగుంట. తొట్టంబేడు మండలాలు నుండి తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జి విజయ్ కుమార్. రంగినేని చెంచయ్య నాయుడు. నాగమల్లి దుర్గా ప్రసాద్. కన్నలి ప్రతాప రెడ్డి. కన్నలి ప్రవీణ్ రెడ్డి. నాగమల్లి వినయ్ కుమార్. ధనంజయులు నాయుడు. తాటి పర్తి ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# శివయ్య సేవలో హైకోర్టు జడ్జి

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జ్ వై. లక్ష్మణరావు కుటుంబ సభ్యులతో విచ్చేశారు. వారిని దేవస్థానం అధికారులు స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబసమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏ.ఈఓ సతీష్ మాలిక్, శ్రీకాళహస్తి 12వ అడిషనల్ డిస్టిక్ కోర్టు జడ్జి శ్రీనివాస్ నాయక్. ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# పారదర్శకమైన ఓటరు జాబితాను తయారు చేయండి

## - చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పారదర్శకమైన ఓటరు జాబితా తయారీ చేయడంలో భాగంగా మరణించిన వారి పేర్లను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డి ఆర్ ఓ కె. మోహన్ కుమార్‌తో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాను పారదర్శకంగా సిద్ధం చేసేందుకు బిఎల్ఓ లు క్షేత్ర స్థాయిలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని ముందుకు వెళ్ళేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎన్ సి డి 3.0



సర్వే చేయడం జరుగుతున్నదని, తద్వారా ప్రతి కుటుంబంలోని వివరాలను సేకరించడం జరుగుతున్నదని, మరణించిన వారి వివరాలు కూడా వైద్య ఆరోగ్య శాఖ వద్ద ఉంటాయని, వారితో ఎలెక్షన్ సెల్ అధికారులు సమన్వయం చేసుకుని ప్రతి నియోజకవర్గంలో సచివాలయం వారీగా మరణించిన వారిని ఓటర్ల జాబితా నుండి తొలగించే ప్రక్రియ ప్రారంభించాలన్నారు. ఫారం 6 కింద 3,595 అందగా 2297, ఫారం 7 కింద 3,034 దరఖాస్తులు అందగా అందులో 1,889, ఫారం 8 కింద 5,304 దరఖాస్తులు అందగా 4,177 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందన్నారు. మరణించిన, మల్టిపుల్ ఓటర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించేందుకు చర్యలు చేపట్టాలని టిడిపి పార్టీ ప్రతినిధి సురేంద్ర కుమార్, పోలింగ్ స్టేషన్లను ప్రజలకు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో కొత్తగా ఓటర్లు నమోదైన వారికి కార్డుల పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని బిజెపి పార్టీ ప్రతినిధి అట్లూరి శ్రీనివాసులు, ఒక నియోజకవర్గం నుండి మరొక నియోజకవర్గానికి ఓటర్ల జాబితాలో పేర్లను మార్పుకు సంబంధించి అంశాలను పరిశీలించాలని సిపిఎం పార్టీ ప్రతినిధి గంగరాజు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులైన వైఎస్ఆర్ సిపి ఎన్. ఉదయ్ కుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి బాల సుబ్రహ్మణ్యం, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ పరదేశి, జనసేన ప్రతినిధి యశ్వంత్, బి ఎస్ పి ప్రతినిధి భాస్కర్ ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ వాసుదేవన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## మంత్రి నారా లోకేష్‌ని కలిసిన నాగమల్లి దుర్గాప్రసాద్

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత నాగమల్లి దుర్గాప్రసాద్. నాగమల్లి వినయ్ కుమార్ ఆంధ్రప్రదేశ్ పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. సందర్భంగా నాగమల్లి దుర్గాప్రసాద్ మంత్రి నారా లోకేష్‌తో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు.

**మంత్రికి జిఎంపీ సమస్యలపై ఆర్ఎంపీ డాక్టర్లు వినతి:** శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి మంత్రి నారా లోకేష్ కు గురువారం జీ ఎంపీ సభ్యులు ఆధ్వర్యంలో వారి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. శ్రీ సిటీ లో పర్యటన ముగించుకొని శ్రీకాళహస్తి బైపాస్ మార్గంలో రేణిగుంట ఎయిర్ పోర్టుకు వెళుతున్న లోకేష్ కు జిఎంపీ సమస్యలపై వారి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే ఆరోగ్య శాఖ మంత్రితో చర్చించి మీకు తగు న్యాయం చేస్తానని సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్.ఎం.పి డాక్టర్లు ఏడు కొండలు, మోహన్, శివశంకర్, సురేష్ రెడ్డి, రాంబాబు, వీరయ్య, మాల్యాద్రి, రాంబాబు, రాజేంద్ర కుమార్ రెడ్డి, భాష తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే

**తిరుపతి పొలిటికల్, మేజర్‌న్యూస్:** 44వ డివిజన్ మధురానగర్‌లో 36.65 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గురువారం ఉదయం ప్రారంభించారు. ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు జనసేన కార్పోరేటర్ వరికుంట్ల నారాయణ ఆధ్వర్యంలో కార్పోరేటర్లు ఘన స్వాగతం పలికారు. అనంతరం పూజాకార్యక్రమం తరువాత శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ఆరణి ఆవిష్కరించి రోడ్డును ప్రారంభించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నగరంలోని రోడ్ల ప్యాచ్ వర్కలను పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గత పాలకుల తీరుతో మున్సిపల్ కార్పొరేషన్ ను అప్పుల కుప్పగా మారిందని ఆయన ఆరోపించారు. తిరుపతిని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు ఐటి శాఖ మంత్రి లోకేష్ లు కట్టుబడి ఉన్నట్లు ఆయన చెప్పారు. కాగా నర్శరీరోడ్డు ఆక్రమణలతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని స్థానికులు ఎమ్మెల్యే కు విన్నవించుకున్నారు. రోడ్డును పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ ఎస్ ఈ శ్యామ్ సుందర్, ఎంఈ గోమతి, డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, కార్పోరేటర్లు దూది కుమారి, సికె రేవతి, ఆదం సుధాకర్ రెడ్డి, దూది శివ, యాదవకృష్ణ, రాజా రెడ్డి, సుధాకర్, సాయిదేవ్ యాదవ్, బాజ్జీ, రాజేష్ ఆచ్చారి, ఆళ్వార్ మురళీ, ఆముదాల వెంకటేష్, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, కొండా రాజ్ మోహన్, రమేష్, సుధీర్, మునస్వామి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులు దాడుల నుంచి స్వీయ రక్షణ పై ప్రజలకు అవగాహన కల్పించండి : ఎస్పీ మణికంఠ

**చిత్తూరు క్రైమ్ మేజర్ న్యూస్:** ఉగ్రవాదులు దాడులు జరిగినప్పుడు సమీపాన ఉన్న పౌరులు ఏ విధంగా స్వీయ రక్షణ పొందాలి, ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టాలి, రక్షణ దళాలు ఉగ్రవాదులను ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై ప్రజలకు అవగాహన కనిపించాల్సిందిగా జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు పోలీసులకు దిశా నిర్దేశం చేశారు. ఇందులో భాగంగా గురువారం పట్టణ రైల్వే స్టేషన్లో పోలీసులు మాక్ డ్రిల్ నిర్వహించారు. కేంద్ర హోంశాఖ, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు, జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు, ఆదేశాల మేరకు పోలీసు, రెవిన్యూ, అగ్ని మాపక, హెల్త్, రైల్వే, జి.అర్.పీ, ఐసీడీఎస్, ఇతర శాఖలు సమన్వయం తో ఈ మాక్ డ్రిల్ ను నిర్వహించి ప్రయాణికులు, స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. రైల్వే స్టేషను, ఇతర పబ్లిక్ ప్రదేశాలలో ఉగ్రవాద దాడులు వేళ అత్యవసర, ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడినప్పుడు, పౌరులు వెంటనే తీసుకోవలసిన జాగ్రత్తలు, సైరన్లు మోగినప్పుడు తక్షణమే ఏమి చేయాలి, రక్షణ కోసం ఎలాంటి చర్యలు చేపట్టాలి, అనే విషయాలపై స్పెషల్ పార్టీ పోలీసులు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ఫైర్, హెల్త్ సిబ్బంది వెంటనే చేపట్టే చర్యలు మాక్ డ్రిల్ ద్వారా చూపించారు. ఉగ్రవాదులు దాడులకు పాల్పడితే ఆ సమయంలో ఎలాంటి భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలి, బాంబులు అమర్చిన ప్రాంతాన్ని బాంబు స్క్వాడ్ ద్వారా గుర్తించి వాటిని ఎలా డిస్పోజల్ చేయాలి, మాక్ డ్రిల్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏ.ఆర్ శివానంద కిషోర్, చిత్తూరు సబ్-డివిజన్ డీఎస్పీ సాయినాథ్, ఏ.ఆర్ డి.ఎస్పి చిన్ని కృష్ణ, ఒకటవ పట్టణ సీఐ మహేశ్వర, రెండవ పట్టణ సీఐ నెట్టికంటయ్య, ఆర్పి.ఎఫ్. సిఐ కుమార్, అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ కరుణాకర్, మున్సిపల్, ఎలక్ట్రికల్, వైద్య అంబులెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.



ఆలయ పరిసరాల్లో...

# దుకాణాలు రోడ్లపై పెట్టకుండా చర్యలు చేపట్టండి

## - కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి తాతయ్యః గుంట గంగమ్మ ఆలయ పరిసర ప్రాంతాల్లో రోడ్లపై దుకాణాలు పెట్టకుండా తగు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. జాతర నేపథ్యంలో ఆలయంలో భక్తులకు కల్పించిన ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులతో కలసి కమిషనర్ గురువారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆలయానికి భక్తులు వచ్చి, వెళ్ళే మార్గాల్లో ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని అన్నారు. ముఖ్యంగా ఆలయ పరిసరాల్లో రోడ్లపై దుకాణాలు పెట్టడంతో ఇబ్బందులు వస్తున్నాయని, అలా రోడ్లపైకి రాకుండా లైన్లు వేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను, ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. ఈ నెల 12,13,14 తేదీల్లో భక్తులు ఎక్కువగా వస్తారని అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. భక్తులకు ఇబ్బందులు రాకుండా కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని, ఇందులో 24 గంటలు అన్ని శాఖల సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు. త్రాగునీరు అందుబాటులో ఉంచామని, మరుగు దొడ్లు, ఆలయ పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టాలని అన్నారు. భక్తులు ఇబ్బంది లేకుండా అమ్మవారి దర్శనానికి వచ్చి వెళ్లేలా అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. వృద్ధులు, పిల్లలు, వికలాంగులు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, కృష్ణారెడ్డి, ఈ.ఈ. రవీంద్ర, తులసి కుమార్, ఆలయ ఈవో జయకుమార్, డీసీపీ మహాపాత్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి. ఈ.లు శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.





## నేడు ఎమ్మెల్యే కార్యాలయంలో వినతుల స్వీకరణ



**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** నేడు నగరం లోని స్థానిక లక్ష్మీ నగర్ కాలనీ నందు గల చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కార్యాలయం లో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం వరకు నియోజకవర్గ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ప్రజలు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాన్ని జత చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని సంబంధిత శాఖల అధికారులు హాజరుకావాలన్నారు

## గ్రామ దేవత పోలేరమ్మ హుండీ ఆదాయం లెక్కింపు

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** నాయుడుపేట పట్టణంలోని గడియారం సెంటర్ వద్ద వెల్లచి ఉన్న గ్రామ దేవత పోలేరమ్మ హుండీ లెక్కింపును దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్రీనివాసబాబు, కార్యనిర్వహణ అధికారి రవికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. జాతర ముగిసిన నేపథ్యంలో హుండీ లెక్కింపు నిర్వహించాగ హుండీ ద్వారా 4,23,017, టికెట్లు ద్వారా 76,100, కానుకలు ద్వారా 23 73 భక్తులు అమ్మవారికి సమర్పించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో విన్నమాల పెద్దకాపు అరవ భూమి శ్రీనివాసులురెడ్డి, కమిటీ సభ్యులు, సిబ్బంది ఉన్నారు.



## కీలక పరిపాలనా విభాగాల్లో వైస్-ఛాన్సలర్ ఆకస్మిక తనిఖీలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గురువారం శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అప్పారావు పరీక్షల విభాగం,అభివృద్ధి విభాగం,ఆర్థిక విభాగం,ఇడిపి సెల్‌తో సహా పలు విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.సిబ్బంది హాజరు,పని పద్ధతులను వ్యక్తిగతంగా సమీక్షించారు. ఆయన ఉద్యోగులతో మాట్లాడుతూ కార్యాలయంలో క్రమశిక్షణ,జవాబుదారీతనం యొక్క ప్రాముఖ్యతను వివరించడంతోపాటు, “కర్తవ్య నిర్వహణే పూజ”అని వ్యాఖ్యానించారు. విశ్వవిద్యాలయం ప్రతిష్టను నిలబెట్టడానికి ఉద్యోగులు నిజాయితీ, నిబద్ధతతో పనిచేయాలని ఆయన కోరారు. సమిష్టి కృషి ,అంకితభావం ద్వారా విశ్వవిద్యాలయం ప్రగతి సాధించగలదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## కంచి గరుడ సేవ గోడ పత్రికలు ఆవిష్కరణ



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి మున్సిపాలిటీ నగరి పట్టణంలో టీటీడీ అనుబంధంలో ఉన్న శ్రీ కరియమాణిక్య స్వామి ఆలయంలో మే 13 మంగళవారం జరుగు కంచి గరుడ సేవ ఉత్సవమునకు సంబంధించినటువంటి స్థానిక భక్తుల సహకారంతో ముద్రించిన గోడ పత్రికలు ఆలయాధికారి వెంకటరమణ ఆవిష్కరణ గావించారు. మే 13 జరుగు ”కంచి గరుడసేవ ”ఉత్సవమునకు ప్రత్యేకముగా తిరుమల తిరుపతి దేవస్థానముల ఈఓ, జెఈఓ, డిప్యూటీ ఈవో, ఏఈఓ పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు జరుగుచున్నదని ,ఉత్సవ ము జరుగు నాడు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ధన్వంతరాచార్యులు, నరసింహ ప్రసాద్, వేద పారాయణ పండితులు రాంప్రసాద్, ఆలయ అభివృద్ధి సలహా సభ్యులు, ఆలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## తాగు నీరు వృథా..
## పట్టించు కోని అధికారులు



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఆనంద్ కాలనీ( సరస్వతి స్కూల్ వీధి) నందు త్రాగు నీరు పైపులైను రంధ్రం పడడంతో గత కొన్ని రోజులుగా నీరు వృథా గా పోతుం ది కానీ మున్సిపల్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం ఎండా కాలంలో నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడడం వల్ల నీటి కష్టాల లేకుండా వుంటుందని తెలియజేశారు, కాని ఏమా త్రం పట్టించుకోకుండా మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్నారు, దీనికి సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## నూతన ఎంపీడీఓ శుభాకాంక్షలు



**గుడిపాల, మేనేజర్‌న్యూస్:** మండలం నూతన ఎంపీ డీఓగా బాధ్యతలు స్వీకరించిన శిరీష మర్యాదపూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు దేవపత్ని అనిల్ కుమార్, గుడిపాల ఎంపీటీసీ హరిప్రసాద్,మరియుమండల పార్టీ నాయకులు. గుడిపాల మండల అభివృద్ధి కేంద్రంలో నూతన ఎంపీడీవోను దుస్సాలతో సత్కరించి స్వాగతం పలికారు.అనంతరం మండల ఉన్న తస్థాయి అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులను గుర్తించి, ప్రజల్లో అందేలా చూడాలని అనిల్ కుమార్ చౌదరి కోరారు. మండల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీవోశిరీషను కోరారు. అనంతరం పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు అనిల్ కుమార్, గుడిపాల ఎంపీటీసీ గోళ్ళ హరి ప్రసాద్, రామాపురం హరి, చందు, చల్లా, నిత్య, నాగరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతికత అవసరం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** రైతులు ఆధునిక సాంకేతికత పరిజ్ఞానం ఉపయోగించాలని వ్యవసాయ సంచారకులు మధుసూదన్ రెడ్డి అన్నారు. స్కిల్ అప్ శిక్షణ కార్యక్రమము ఆర్‌కెవిబి.పేట, కతెరపల్లి రైతుసేవాకేంద్రం నందు రైతులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యం రైతులకు ఆధునిక సంకేతిక పరిజ్ఞానము ఇవ్వడం, చిత్తూర్ జిల్లా కలెక్టర్ ప్రోత్సాహకంతో వ్యవసాయశాఖ ద్వారా ప్రతి రైతుసేవ కేంద్రం నందు 30 మంది రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి సహాయవ్యవసాయసంచాలకులు వై.మధుసూదన్ రెడ్డి, వ్యవసాయాధికారి.హేమలత కార్వేటినగరం పర్యవేక్షణ అధికారులుగా రైతులు వ్యవసాయవిస్తరణ అధికారి గాయత్రి ఎం.మునికృష్ణ రైతులు హాజరైనారు.

## దివ్యాంగ అభ్యర్థులకు
## ఆన్లైన్ ద్వారా ఉచితంగా డిఎస్‌సి కోచింగ్

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** దివ్యాంగ అభ్యర్థులకు ఆన్లైన్ ద్వారా ఉచితముగా డి ఎస్ సి కోచింగ్ అందించనున్నట్లు, ఈ నెల 11 వ తేది లోగా వెబ్సైట్ ద్వార దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కనీసం 40 శాతం వైకల్యము ఉన్న అంధులు, బధిరులు శారీరక వికలాంగులు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఏ.వై. శ్రీనివాస్ ఒక ప్రకటలో తెలిపారు.

# మద్యం కుంభకోణంపై సీబీఐతో విచారణ జరిపించాలి

**- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి**
**వెంకటీల సురేంద్ర కుమార్**




**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రంలో 2019-2024 మధ్య జరిగిన మద్యం కుంభకోణంపై సీబీఐ, ఈడీతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురు వారం నగరంలోని చిత్తూరు జిల్లా టిడిపి కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకటీల మాట్లా డుతూ 2019-24 మద్యం కుంభకోణంపై వాస్తవాలు వెలుగులోకి తీసుకురావడం కోసం సీబీఐ, ఈడీ లతో విచారణ జరిపించాలని, ఈ కుంభకోణంలో ఉన్నత స్థాయి ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ ప్రతినిధులు ఉన్నారని, మూడు వేల కోట్లకు పైగా కుంభకోణం జరిగిందని,కొత్త మద్యం కంపెనీలు రంగంలోకి తీసుకు వచ్చి వారికి ముడుపులు ఇచ్చే వారికి భారీ ఆర్డర్లు ఇచ్చారని, నాసిరకం మద్యం అమ్మకాలతో వినియోగదారుల ఆరోగ్యం ను దెబ్బతీ శారని,దశల వారీగా మద్యపాన నిషేధం తీసుకు వస్తామని ప్రజలను మభ్యపెట్టి చివరికి వ్యక్తిగత మద్యం వినియోగం 5.55 లీటర్ల నుండి 6.23 కి పెంచారని, కిడ్నీ, లివర్ రోగుల సంఖ్య 54 శాతం పెరిగాయని, అధికారికంగా కొన్ని మద్యం తయారీ కంపెనీలకు మాత్రమే అనుమతులు ఇవ్వడం జరిగిందని, కానీ మద్యం దుకాణాలలో అనుమతులు లేని నాశరకం మద్యాన్ని మంచి విక్రయించి వినియోగదారుల ఆరోగ్యంతో చెలగాటం ఆడారన్నారు. ఎందుకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు.

## డిపిటిఓగా కె.వెంకట రావు బాధ్యతల స్వీకరణ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గత కొంతకాలం క్రితం ప్రకాశం జిల్లా ఏపీఎస్ ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి (డిపిటిఓ)గా బాధ్యతలు నిర్వహించిన కె.వెంకటరావు బదిలీపై తిరుపతి జిల్లాకు విచ్చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయం లోని ఆయన చాంబర్ నందు డిపిటిఓ గాబాధ్యతలు స్వీకరించారు. అనంతరం తిరుమల ఆర్టీసీ బస్సు డిపోను సందర్శించి తిరుమలకు వచ్చే భక్తులకు మరింత సౌకర్యమైన ప్రయాణాన్ని అందించడం కోసం సిబ్బందికి విలువైన సూచనలను ఆయన ఇవ్వడం జరిగింది. తదనంతరం స్థానిక జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయంలో అన్ని విభాగాలను పర్యవేక్షించి సంస్థ అభివృద్ధికి కృషి చేస్తూ,విలువైన ప్రయాణ సౌకర్యాన్ని ప్రయాణికులకు కలిగించాలని అన్ని విభాగాల సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేశారు.ఈ సందర్భంగా కార్యాలయంలోని పర్సనల్ ఆఫీస్ సిబ్బంది, అకౌంట్స్ సిబ్బంది, మెకానికల్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది అలాగే ఇతర ఆఫీసు సిబ్బంది జిల్లా ప్రజా రవాణా అధికారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన ప్రకాష్ నాయుడు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీ సిటీలో ఎల్జి ఎలక్ట్రానిక్స్ పరిశ్రమకు శంకు స్థాపన చేసిన రాష్ట్ర విద్యా.



ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబుని రేణిగుంట విమానాశ్ర యంలో తిరుపతి పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షులు టి ప్రకాష్ నాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమస్యలపై లోకేష్‌కు విన్నవించారు. సానుకూలంగా స్పందించారని టీ ప్రకాష్ నాయుడు తెలిపారు.

### మంత్రి నారా లోకేష్‌తో సుధా యాదవ్



ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సత్య వేడు పర్యటన సందర్భంగా రేణిగుంట విమానాశ్ర యంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత వి జయచంద్ర నాయుడుతో కలిసి మంత్రి నారా లోకేష్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. సందర్భంగా నారా లోకేష్ కండువా సుధా యాదవ్‌కి మెడలో వేసి సాదరంగా ఆహ్వానించారు.

## అవినీతి భయంతోనే సర్వసభ్య సమావేశం వాయిదా

**-టీడీపీ ఎంపీటీసీ ఆరోపణ**



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి బయట పడుతుందనే భయంతోనే పెద్దపంజాణి మండల సర్వసభ్య సమావేశం జరగనీయకుండా కొంతమంది వైసీపీ నాయకులు వాయి దా వేస్తున్నారని పెద్దపంజాణి మండలం వీరప్పల్లి ఎంపీటీసీ సుబ్ర హ్మణ్యం ఆరోపించారు. పెద్దపంజాణి మండల సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేయడాన్ని నిరసిస్తూ లింగాపురం సర్పంచ్ రుద్రమూర్తి నాయుడు, వీరప్పల్లి ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం ఎంపీడీవో కార్యాలయం ఎదుట గురువారం తమ అసహనం వ్యక్తం చేశారు.పెద్దపంజాణి మం డలంలో సర్వసభ్య సమావేశము గత రెండు రోజులు పాటు వాయిదా పడింది. దీనికి ముఖ్యమైన కారణం గత ప్రభుత్వంలోని ప్రజా ప్రతి నిధులు చేసిన అవినీతి బయటపడుతుందనే ఉద్దేశంతో నేడు ఎంపీ టీసీలను సర్పంచులను నాయకులు మభ్యపెడుతున్నారన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే సమావేశంలో చర్చించాలే గానీ ఇలా వాయిదాలు వేయడం సరికాదన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఓర్వలేక మండల సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేయడం ఎంతవరకు సబబని వారు ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో కొంతమంది నాయకులు అధికారుల అండతో వీరప్పల్లి గ్రామ పంచాయతీ,సుద్దగుండ్లపల్లి రెవెన్యూ గ్రామ లెక్క దాఖలాలో జడ్పిటిసి సభ్యురాలు సుష్మ కీర్తి సర్వేనెంబర్ 159/4 విస్తీర్ణము రెండు ఎకరాల 72 సెంట్లు భూమి అనువంశికమని రికార్డుల్లో ఉందని, అయితే జడ్పిటిసి సభ్యురాలు ఎక్కడ పుట్టారు, వారి పూర్వీకులు వీరప్పల్లి పంచాయతీలో ఎవరో చెప్పాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేసారు. గత ప్రభుత్వంలో అవినీతి రాజ్యమేలి వారి బాగోతం బయటపడుతుందనే భయంతోనే మండల సాధారణ సర్వసభ్య సమావేశాలు వాయిదా వేయడం సరికాదన్నారు.గత ప్రభుత్వంలో ఎంపీటీసీ సభ్యులకు కనీసం గౌరవ వేతనాలు కూడా ఇవ్వలేని స్థితిలో ఉండి అభివృద్ధిని పట్టించుకొన్న పాపాన పోలేదన్నారు. గతంలో వారు చేసిన అవినీతిని బయటపెడతామనే ముఖ్య ఉద్దేశంతో ఈ సమావేశాల వాయిదాకు ముఖ్య కారణమన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్‌ను
## కలిసిన వైకాపా మండల నాయకులు



**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండలంలోలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల వివిధ అనుబంధ విభాగాలలో నియమితు లైన వారు గురువారం పలమనేరులో పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ నివాసంలో కలసి భారీ గజమాల వేసి శాలువా లతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. తమకు వైయస్సార్ పార్టీలో అనుబంధ విభాగాలలో నూతన పదవులు కట్టబెట్టినందుకు వైకాపా పట్ల తమ వంతు ఎప్పటికీ కృషి చేస్తా మని, 2029 వ సంవ త్సరంలో తిరిగి రెండవసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చూడా లన్నదే మా లక్ష్యం అని తెలిపారు. కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన వారు మండల రైతు విభాగం అధ్యక్షులు అరుణామల్ రెడ్డి, పంచా యతీరాజ్ విభాగం అధ్యక్షులు వెలుతురు చేను సుబ్రమణ్యం, బిసి సెల్ అధ్యక్షులు మొగిలీశ్వర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజా, యువత అధ్యక్షుడు గజేంద్ర, మహిళా విభాగం అధ్యక్షురాలు పి.వాణిప్రియా, మైనార్టీ వింగ్ అధ్యక్షులు షాకీర్, వాణిజ్య విభాగం అధ్యక్షులు విజయ్ కుమార్‌రెడ్డి, ఆర్టిఐ విభాగం అధ్యక్షులు జె.సురేంద్ర, సోషియల్ మీడి యా అధ్యక్షుడు శైలేష్ బాబు, మండల బూత్ కమిటీ అధ్యక్షుడు భాను ప్రకాష్ రెడ్డి, వాలంటీర్ అసోసియేషన్ అధ్యక్షుడు సుదర్శన్, ఐటీ విభా గం అధ్యక్షులు సుధీర్,వైయస్సార్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు రియా జ్ ఉన్నారు. కార్యక్రమం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి, వైస్ ఎంపిపి శిరీష్ రెడ్డి,జిల్లా సేవాదళ్ అధ్య క్షులు కిషోర్ కుమార్‌రెడ్డి, మండల కో - ఆప్షన్ మెంబర్ అన్ను, వైసీపీ నాయకులు ఖాధర్, తెలగం నాగభూషణం,శ్రావణ్ పాల్గొన్నారు.

## జనసేన నాయకుడు బత్తిన మధుబాబు ఆధ్వర్యంలో అన్నదానం



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో అణువులు బాసిన కావలి మధు సూదన్ రావు పెద్దకర్మ సందర్భంగా గురువారం తిరుపతి రుయా ఆసుపత్రి ఎదుట తిరుపతి జనసేన నాయకులు బత్తిన మధుబాబు ఆధ్వర్యంలో గురువారం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమాయక మహిళల నుదుట నుంచి ముష్కరాలు తుడిచి వేసిన సింధూరం వారి పాలిట రక్తం సింధూరం అయిందని పాకిస్తాన్ కి దీటుగా మన భారత్ సైన్యం అత్యంత సమర్థతతో దాడులు జరిపి సింధూర పేరుతో మన సైన్యం దేశానికి గర్వకారణంగా నిలిచిందన్నారు.



## మూగ జీవికి అండగా హెల్పింగ్ హార్ట్స్

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** కాలు విరిగి పోయి చాలా భాదపడుతున్న ఓక మూగ జీవి ఆవు దూడకి హెల్పింగ్ హార్ట్స్ అండగా నిలబడి శస్త్రచికిత్సలు చేయించడం జరిగింది. గురువారం తిరుపతి ఎస్వీ హైస్కూల్ గ్రౌండ్ వద్ద కాలు విరిగిన ఆవు దూడను గమనించిన హెల్పింగ్ హార్ట్స్ ప్రతినిధులు కల్లుపల్లి సురేంధర్ రెడ్డి, చంద్రగిరి కిశోర్ రెడ్డి, అడ్రాయిట్ ప్రణిత్ రెడ్డి, శేఖర్ నాయర్, చంద్రల చొరవతో మరికొంత మంది ఇందిరానగర్ వారి సహకారంతో హాస్పిటల్ కి తీసుకు వెల్లగా తిరుపతి ఎస్వీ వెటర్నరీ హాస్పిటల్ సర్జన్ ప్రొపెసర్ డాక్టర్ రఘునాధ్, డాక్టర్ భారతీ వారి వైద్య బృందం ప్రత్యేక శ్రద్ధ చూపి ఆవు దూడకి వైద్యం అందించి, అల్యూమినియం రాడ్ లతో పిండి కట్టు వేసి కాలుకు చికిత్స అందించడం జరిగింది.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం బాలాజీ కాలనీ వద్ద వెలిసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకం, హోమం, సాయి వ్రతం, కుంకుమార్చనలు,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించిన భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాంశెట్టి రాజశేఖర్, ఉప కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వికలాంగునికి వీల్ చైర్ అందించిన జనసేన నాయకులు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలం గోపిశెట్టి పల్లి పంచాయతీ పరిధిలో ఉన్న ఈదువారి పల్లి దళితవాడకు చెందిన శ్రీరామయ్య రెండు కాళ్ళు పోగొట్టుకొని, నడకను కోల్పోయిన ఆయనకు జనసేన ఆధ్వర్యంలో వీల్ చైర్ ను ఏపీ మాల వెల్ఫేర్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్, స్టేట్ డైరెక్టర్, నియోజకవర్గం ఇంచార్జియుగంధర్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పింఛన్ 15 వేల రూపాయలు వచ్చే విధంగా అధికారులతో సంప్రదించి పింఛన్ మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం మండల అధ్యక్షులు విజయ్, పెనుమూరు మండల ఉపాధ్యక్షులు ప్రసాద్, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు వెంకటేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, ప్రధాన కార్యదర్శి ప్రతాప్, కార్యదర్శి మురళి, గోపిశెట్టి పల్లి పంచాయతీ అధ్యక్షులు గురవయ్య, వెదురు కుప్పం మండల అధ్యక్షులు పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి బెనర్జీ, సీనియర్ నాయకులు జయ చంద్రయ్య, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా సంకటహార అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

**- హాజరైన వైసీపీ నేతలు భూమన కరుణాకర్ రెడ్డి, అంజూరు తారక శ్రీనివాసులు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని దిగువ సన్నిధి వీధిలో శ్రీకాళహస్తి బ్రాహ్మణ సేవా సమాజం అధ్యక్షులు సింగరాజు ప్రకాశం శాస్త్రి శ్రీ హనుమాన్ సేవా సమితి అధ్యక్షులు దర్భా తులసి రామ్ శర్మ. మిత్ర బృందం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ సంకటహార అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ. మహా కుంభాభిషేకం కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీశ్రీశ్రీ సంకటహార అభయ ఆంజనేయ స్వామి వారినీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శేష వస్త్రం సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. హిందు మతంలో హనుమంతునికి ఎంతో ప్రాముఖ్యత ఉంది.ఆనాడు హనుమంతుడు లేకుంటే రాముడు రావణుడిని జయించడం చాల కష్టం అయ్యేది. హిందువులు ఎలా ఉండాలో ధర్మాన్ని ఎలా రక్షించాలి అని హిందూ ధర్మానికి ప్రతీక హనుమంతుడు అని తెలియజేశారు. శ్రీశ్రీశ్రీ



సంకటహార అభయ ఆంజనేయ స్వామి ఆలయం నిర్మించిన శ్రీ హనుమాన్ సేవా సమితి అధ్యక్షులు దర్భా తులసి రామ్ శర్మ. మిత్ర బృందంకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఫోటోలు 2 కుంభాభిషేకంలో కరుణాకర్ రెడ్డి. అంజూరు దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ రాముడు వానరులతో కడలిపై సేతువు నిర్మించి చేసిన రామ రావణ యుద్ధంలో హనుమంతుడు గొప్ప పాత్ర పోషించాడు. లక్షల మంది రాక్షసులను సంహరించండి లక్ష్మణుడు మూర్ఛపోగా రాత్రికిరాత్రై ఔషధీ పర్వతం తెచ్చి రక్షించాడు. రావణుడి మరణం తరువాత అయోధ్యకు వెళ్ళి భరతనుకి రాముని రాక ఎరిగించి స్వాగత కార్యక్రమాలు నిర్వహింపచేసించి హనుమంతుడే! శ్రీ రామ పట్టాభిషేక వేళ సీతమ్మతో అమూలూమైన రత్నహారాన్ని ఇవ్వడమే గాక రాముడు తన సోదరులకు కూడా చూపని ప్రేమ చూపి చిరంజీవిత్వాన్ని, రాబోయే కల్పంలో బ్రహ్మ పదవిని కూడా ప్రసాదించాడు. హనుమంతుని జీవనం మనకందరకూ ఆదర్శవంతమైంది. తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, నియోజవర్గ యువత అధ్యక్షులు శ్రీవారి సురేష్, మాజీ కౌన్సిలర్ కంటా ఉదయ్ కుమార్, ధన, వేలూరు రమేష్, ముని కుమార్. భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల కోసం నీటి నమూనా సేకరణ

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి మండలం, చలమంగళం పంచాయతీ,చిన్నేపల్లి గ్రామంలో నీటి పరీక్షల నిమిత్తం తాగునీటి నమూనా ను గురువారం అధికారులు సేకరించారు. పలమనేరు సబ్ డివిజన్ ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్టాలిన్ ఈ సందర్భంగా చిన్నేపల్లి గ్రామంలో నిర్మించిన తాగు నీటి ట్యాంకు నుండి పరీక్షలు నిమిత్తం నీటి నమూనాలు సేకరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజి,ల్యాబ్ అసిస్టెంట్ కెమిస్ట్ మణికంఠ, చలమంగళం గ్రామపంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



## రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్‌కు దరఖాస్తు చేసుకోండి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని ఉన్న మైనార్టీ కార్పొరేషన్ కొరకు దరఖాస్తులు ఈ నెల 25 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో చంద్రమౌళి ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులయిన వారు సంబంధిత గ్రామ సచివాలయమలలో అవసరమయిన ధృవపత్రములతో ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవలసినదిగా తెలియచేయడమైనది.

## అన్నదానంలో పాల్గొన్న దేవస్థానం మాజీ చైర్మన్

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని అంజూరు ప్రతిభా దేవి ప్రథమ వర్ధంతి సందర్భంగా భర్త బాలిశెట్టి చెంచయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. ముందుగా చిత్రపటం వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అన్న దాన కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో అంజూరు వెంకటేష్ బాబు, పోలసాని స్వర్ణ మూర్తి, పోలసాని షణ్ముఖం, నియోజవర్గం యువత అధ్యక్షులు శ్రీవారి సురేష్, మాజీ కౌన్సిలర్ కంటా ఉదయ్, అంజూరు భాను ప్రకాష్, బాలిశెట్టి వినీత్ సాయి,అంజూరు యశ్వంత్య, యనమల మునికృష్ణయ్య, పసుపులేటి సిద్ధార్థ, పోలి శ్రీధర్, దర్వాజ చేతన్ కృష్ణ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో క్లీనర్‌కు గాయాలు

**పెళ్ళకూరు మేజర్ న్యూస్:** 71 వ నంబరు జాతీయ రహదారి మార్గంలో కొత్తూరు గ్రామం వద్ద ఆగి ఉన్న లారీని అదే మార్గంలో టమాటా లోడుతో వెళుతున్న మరో లారీ గురువారం ప్రమాదవశాత్తు ఢీకొనడం జరిగింది. ఈఘటనలో క్లీనర్ శర్వనన్ కు గాయాలైనాయి. పోలీసుల సమాచారం మేరకు వివరాలు. పుంగనూరు నుంచి టమోటా లోడుతో కోల్ కత్త వెళుతున్న లారీ మార్గమధ్యలో కొత్తూరు గ్రామం గిరిజన కాలనీ వద్ద ఆగి ఉన్న మరో లారిని ప్రమాదవశాత్తు ఢీకొన్నది. ఈ ఘటనలో టమోటా లారీ క్లీనర్ శర్వనన్ కు గాయాలైనాయి. స్థానికులు గాయపడిన క్లీనర్ను చికిత్స నిమిత్తం నాయుడుపేటకు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేశారు.



# ఎల్‌జీ శ్రీసిటీ యూనిట్‌కు నారా లోకేష్ భూమి పూజ

(మొదటిపేజీ తరువాయి)

గౌరవంగా భావిస్తున్నాను. ఎలక్ట్రానిక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ హాంగ్‌జు జియోన్, దాని విక్రేత కంపెనీల నాయకత్వ బృందాలు, భాగస్వాములందరికీ నేను హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నాను.

**మేము రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నాం**

ఫ్యాక్టరీ అధునాతన గృహోపకరణాలైన రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండిషనర్లు, వాషింగ్ మెషీన్లు స్మార్ట్, ఇంధన-సమర్థవంతమైన సాంకేతికతతో ఉత్పత్తులను అందిస్తుంది. ఒక స్మార్ట్ ఫ్యాక్టరీ, ఒక స్మార్ట్ రాష్ట్రం, ఒక స్మార్ట్ దేశం యొక్క సరికొత్త ప్రయాణం ఈరోజు ప్రారంభమవుతుంది. ఇది కేవలం తయారీ గురించి కాదుఇది జీవన భవిష్యత్తును రూపొందించడం గురించి. ఇది ఉద్యోగాలను సృష్టించడం, మన యువతకు సాధికారత కల్పించడం, జీవితాలను మార్చడం గురించి. మేము కేవలం కర్మాగారాలను నిర్మించడం లేదుబీ మేము రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నాం. ఎల్‌జి ప్రధాన యూనిట్ దాదాపు 1,500 ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టిస్తుంది. ముఖ్య విక్రేతలు అదనంగా రూ.839 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా మరో 690కి పైగా ఉపాధి అవకాశాలను కల్పిస్తారు. ఇది స్థానిక ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన భారీ ప్రభావాన్ని చూపుతుంది. ఇది కంపెనీకి ఒక కొత్త ఆవిష్కరణ కంటే ఆంధ్రప్రదేశ్ యువతకు కలల సాకార క్షణం. సప్లయ్ చైన్‌ను మరింత బలోపేతం చేయడమేగాక దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గించే హైటెక్ యూనిట్. ఎల్‌జి నాలుగు కీలక విక్రేత భాగస్వాములైన ఎకోరియా, కురోడా ఎలక్ట్రిక్, హేంగ్ సంగ్ ఇండియా, క్యుంగ్‌సంగ్ ప్రెసిషన్ అండ్ టేసంగ్ ఎలక్ట్రానిక్స్ భాగస్వామ్య శక్తి పురోగతికి పాస్‌పోర్ట్ లాంటివి. ఇది వారి ఉమ్మడి సహకార వృద్ధి శక్తిని చాటడమేగాక ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీ పర్యావరణ వ్యవస్థగా ఆంధ్రప్రదేశ్ తనను తాను ఎలా నిలబెట్టుకుంటుందో కూడా ప్రపంచానికి చూపిస్తుంది.






## ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ రాత పరీక్షకు 608 మంది హాజరు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

జిల్లాలో గురువారం నిర్వహించిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ రాత పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని ఈ పరీక్షలకు మొత్తం 911 మంది అభ్యర్థులకు గాను 608 (66.74శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యా రని జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ రాత పరీక్షలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరిగాయని, 911 అభ్యర్థులకు గాను 608 అభ్యర్థులు హాజరయ్యారని వెరసి మొత్తం 66.74 శాతం హాజరయ్యారని, 303 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరం, తాగునీరు, మౌలిక సదుపాయాలు ఏర్పాట్లను చేయడం జరిగిందని తెలిపారు. వేసవి ఎండల దృష్ట్యా పరీక్షలు రాసే విద్యార్థులు అస్వస్థకు గురికాకుండా తక్షణం వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచామని తెలిపారు.

# బండ వేషంలో గంగమ్మను దర్శించుకున్న భక్తులు



(మొదటిపేజీ తరువాయి)

గంగమ్మ ఆలయాన్ని పరిశీలించారు. ఆలయ ప్రాంగణలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆయన ఆదేశించారు. రాను రాను పెరగనున్న భక్తుల రద్దీ దృష్ట్యా క్యూలైన్స్ నిర్వహణపై ఈఓ జయ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. కాగా ఆలయ ప్రాంగణంలో తాతయ్యగుంట గంగమ్మ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. మజ్జిగ ప్యాకెట్స్‌ను భక్తులకు నేరుగా ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, టిడిపి నాయకులు మహేష్ యాదవ్, ఆముదాల తులసీ, చంద్రారెడ్డి, జనసేన నాయకులు రాజా రెడ్డి, జీవకోన సుధాకర్, బాబ్జీ, పోటుకూరు ఆనంద్, ఆర్మాట్ కృష్ణప్రసాద్, ఆముదాల వెంకటేష్, ప్రభాకర్ రెడ్డీ, కొండా రాజ్ మోహన్, రమేష్ నాయుడు, వంశీ, మల్లిశెట్టి లక్ష్మీ, శిరీషా పాల్గొన్నారు.







# గడువులోపు అభివృద్ధి పనులు పూర్తి చేయండి

## స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి స్మార్ట్ సిటీ నిధులతో నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు గడువు లోపు నాణ్యతతో పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో జరుగుతున్న స్విమ్మింగ్ పూల్, సిటీ ఆపరేషన్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, డిజైన్ స్టూడియో, గ్లో గార్డెన్, గరుడ వారధి తదితర ప్రాజెక్టుల పనుల పురోగతిపై ఆయా ప్రాజెక్టుల ప్రతినిధులు, స్మార్ట్ సిటీ అధికారులతో గురువారం ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశీ తో కలసి మేనేజింగ్ డైరెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ వినాయక సాగర్ లో ఏర్పాటు చేస్తున్న గ్లో గార్డెన్, స్విమ్మింగ్ పూల్ పనుల్లో ఆలస్యం అవుతోందని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. సిటీ ఆపరేషన్ సెంటర్‌లో అన్ని విభాగాలకు ఇబ్బంది లేకుండా ప్లాన్ ప్రకారం గదులు కేటాయించాలని అన్నారు. మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ పనులు కూడా ఆలస్యం అవుతోందని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు మరింత వేగంగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఈఈ రవి, డీఈలు రాజు, మహేష్, మధు, ఏఓ రాజశేఖర్, సిఎఫ్ఓ మల్లిఖార్జున, వివిధ ప్రాజెక్టుల ప్రతినిధులు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232